# జీతం చిట్టిలో యూనియన్ చందా
# ఎలా రికవరీ చేస్తారు ?

- కార్మికుల అనుమతి లేకుండా కట్ చేయడం సరికాదు
- పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలి
- కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్
- రుద్రంపూర్‌లో ఐఎన్టీయూసీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం



**కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)**

కార్మికుల అనుమతి లేకుండా జీతం చిట్టిలో యూనియన్ చందా ఎలా రికవరీ చేస్తారు ? అని, కార్మికుల అనుమతి లేకుండా కట్ చేయడం సరికాదని, అందుకు పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు ఐఎన్టీయూసీ అధినాయకత్వం సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ.. కార్మికుల అక్టోబర్ నెల జీతంలో గుర్తింపు సంఘం నాయకులు దేవాలయ నిధి కోడ్ నెంబర్ మీద ప్రతి ఉద్యోగి జీవితంలో 500 రూపాయలు ఏఐటీయూసీ యూనియన్ చందా కట్ చేయడం జరిగింది. కావున దీనిని మేము ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ఖండించారు. కార్మికుల అనుమతి లేకుండా వారి జీతం చిట్టిలో యూనియన్ చందా ఎలా రికవరీ చేస్తారు? సింగరేణి యాజమాన్యానికి ఐఎన్‌టియూసి యూనియన్ సూటిగా ప్రశ్నిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కొంతమంది కార్మికులకు వారి అనుమతి లేకుండా అక్టోబర్ నెల జీతంలో ఒక్కొక్కరికి 500 చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ నం.పై రికవరీ చేసినట్లుగా మా దృష్టికి వచ్చింది, కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ పేరిట రికవరీ చేయటం ఇది యజమాన్యానికి తగదని, ఏకపక్షంగా యూనియన్ దగ్గర నుండి కార్మికుల రికవరీకి సంబంధించిన ఆతరైజేషన్, స్టేట్మెంట్‌తో సరిచూడకుండా రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైతే (ఆథరేట్కజేషన్) రికవరీ కొరకు అనుమతించ లేదో యజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే అట్టి మొత్తాన్ని తిరిగి వాపస్ చెల్లించి ఇలాంటి విషయాలలో ఇండస్ట్రియల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉన్నదని, అలాగే ఏఐటీయూసి యూనియన్ కార్మికులను అయోమాయంకు గురి చేస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బి రాజేశ్వరరావు, కొలిపాక సత్యనారా యణ, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ కార్యదర్శి సైమన్, బాలు, ఐమంత్స్, వై.శంకర్, సకినాల సమ్మయ్య, గోల్కొండ నవీన్, జల్లి కిరణ్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపికుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి,శనిగరపు కుమార్, కే.నట్రాజ్, సిహెచ్ సంఘరావు సాగర్, కరుణాకర్, రవి, క్రాంతి, రవీందర్, చందులాల్, ఓం వాసు, లక్ష్మణ రాజు, ఎర్రబల్లీశ్వర్, దుర్గా సింగ్, నరసింహారావు, వేణుగోపాల్, సాంబమూర్తి ,రామ స్వామి, ప్రభాకర్ , జి ఎఫ్ లెవెన్ బాబు, భాను కమల్, రమాకాంత్, ఏడుకొండలు, గోపాల్, వెంకట్ స్వామి, రఫీ దిన్, రైమా, సాయి తదితరులు పాల్గొన్నారు.

### అపోలో ఫెర్టిలిటీ 'స్కోర్ ఓవర్ ఇన్ఫెర్టిలిటీ'తో
# వంధత్వ సమస్యను అధిగమించడంలో సాయం

**- అపోలో ఫెర్టిలిటీ కన్సల్టెంట్ ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ డాక్టర్ కల్నల్ సందీప్ కరుణాకరన్**

**హైదరాబాద్, నవంబర్ 2024:**

అపోలో ఫెర్టిలిటీ 'స్కోర్ ఓవర్ ఇన్ఫెర్టిలిటీ' ప్రోగ్రామ్ ద్వారా వంధత్వ సమస్యను అధిగమించడంలో జంటలకు సాయపడుతున్నట్లు అపోలో ఫెర్టిలిటీ కన్సల్టెంట్ ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ డాక్టర్ కల్నల్ సందీప్ కరుణాకరన్ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా స్కోర్ ఓవర్ ఇన్‌ఫెర్టిలిటీ స్క్రీనింగ్ ప్యాకేజీ ద్వారా యువ జంటలు తమ సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని ముందుగా అంచనా వేయడానికి ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఇప్పటి వరకు నాలుగు వేల జంటలకు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సమగ్ర ప్యాకేజీలో ఏఎంహెచ్, సెమెన్ స్క్రీనింగ్, యూఎస్జీ, థైరాయిడ్ స్క్రీనింగ్ వంటి పరీక్షల ద్వారా దంపతుల ఆరోగ్యాన్ని విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. మా నిపుణుల బృందం రోగులకు ప్రేమతో కూడిన సేవలు అందిస్తున్నారన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా జంటలకు తమ ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకునే శక్తిని ఇవ్వడం, తల్లిదండ్రుల కలను సాకారం చేయడం మా లక్ష్యమన్నారు. అపోలో ఫెర్టిలిటీ 'థింక్ ఈక్వల్' తత్వాన్ని పాటిస్తుందన్నారు. వంధ్యత్వం అనేది పురుషులు, మహిళలను సమానంగా ప్రభావితం చేయవచ్చన్నారు. ఇద్దరూ సమానంగా పరీక్షించుకోవడం ముఖ్యమన్నారు.

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ప్రతి నాలుగు జంటలలో ఒక జంట వంధ్యత్వ సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అపోలో ఫెర్టిలిటీ 'స్కోర్ ఓవర్ ఇన్ఫెర్టిలిటీ' ప్రచారం జంటలు తమ పేరెంట్‌హుడ్ జర్నీని ప్లాన్ చేసుకోవడానికి, తగిన చర్యలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అధునాతన రోగనిర్ధారణ పరీక్షలు, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఇవి జంటలు తమ స్థితిని అర్థం చేసుకోవడంలోనూ



సరైన నిర్ణయాలు తీసుకోవడంలోనూ సహాయపడ తాయని తెలిపారు. పేరెంట్‌హుడ్ జర్నీని ప్రారంభించ డానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తు ఫెర్టిలిటీ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని ఎగ్ ఫ్రీజింగ్ కోసం 'డ్రీమ్ ఆఫ్ టుమారో', 'నౌ ఫర్ ఫ్యూచర్' వంటివి రూపొందించడంలో అపోలో ఫెర్టిలిటీ ముందుం దన్నారు. అపోలో ఫెర్టిలిటీ ఇప్పటివరకు ముప్పై వేలకు పైగా జంటలు తల్లిదండ్రుల కలను సాకారం చేసుకోవడంలో సహాయపడిందని తెలిపారు.

**అపోలో ఫెర్టిలిటీ గురించి..**

అపోలో ఫెర్టిలిటీ వ్యక్తిగత ఫెర్టిలిటీ సంరక్షణ అందించడంలో అంకితభావంతో పని చేస్తుంది. ఇది క్లినికల్ ఎక్సలెన్స్ కంటే మరింత ముందుకు పోతుంది. నిపుణుల బృందం ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా చికిత్సా ప్రణాళికలు, సానుభూతితో కూడిన మద్దతు అందిస్తుంది. ధర, అందుబాటును దృష్టిలో ఉంచుకుని.. రోగులకు సౌకర్యవంతమైన, పరిరక్షణ వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేస్తుంది. ఆధునిక సాంకేతికత, క్లినికల్ ప్రోటోకాల్‌లతో ఉన్నతమైన చికిత్స అందిస్తుంది. దేశ వ్యాప్తంగా 22 కేంద్రాలతో తల్లిదండ్రుల కలను సాకారం చేసుకునే ప్రయాణంలో తోడుగా ఉంటుంది.

### ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను
# విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య**

**కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)**



ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ ఆదేశాలు మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హించబోతున్న సమగ్ర కుటుంబ సర్వే ను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య విజ్ఞప్తి చేశారు. నెల 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించనున్న ఈ సర్వేకు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా సర్వే కావాల్సిన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, భూమి పట్టా పాస్ బుక్కులు చూపించి సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని కోరారు. అలాగే మీకు తెలిసిన వారు ఇతర గ్రామాలకు వెళ్లి వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రణాళిక ప్రకారం చేసే ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ సర్వే వల్ల రాష్ట్రవ్యాప్తంగా కుల గణన తో పాటు సమగ్ర సమాచారం వద్ద ఉంటుందని, ప్రభుత్వం అమలు చేసే పథకాలకు అర్హులైన పేదలకు అందించటం ఉద్యోగాల్లో ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయవచ్చు అన్నారు.



### కులగణన సర్వేలో అందరూ పాల్గొనాలి

**పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు**

**కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6వ తారీకు నుండి చేపట్టే కులగణన సర్వేలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పిలుపునిచ్చారు. పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూకల రంగారావు మాట్లాడుతూ దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు రూపుమాపాలని, రానున్న రోజుల్లో చట్ట సభల్లో జనాబా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా చేపట్టే ఈ సర్వేలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, దీనికి పట్టణ, మండల కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది అయితా గంగాధర్, బట్టు మురళి నాయక్, ఎల్‌డిఎం కోర్డినేటర్ బద్ది కిషోర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్ రావు, రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, పట్టణ ఓబీసీ అధ్యక్షులు బి.ఎన్ చారి, ఎన్ఎస్‌యూఐ నాయకులు రాము నాయక్, మైనారిటీ నాయకులు చాంద్, ఇమ్మానుయేల్, సాంబయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ షేక్ షఫీ పాల్గొన్నారు.

### కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో పెన్షన్దారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ..

**కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)**



డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు తపాలా శాఖ ఆధ్వర్యాన కొత్తగూడెంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం హెడ్ పోస్ట్ మాస్టర్ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఏటా పెన్షన్ దారులు ప్రభు త్వానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పిం చాల్సి ఉంటుందని, రూ.70 నామమాత్రపు ఫీజుతో పోస్టాఫీసుల్లో సర్టిఫికెట్లు పొందే అవకాశముందని తెలిపారు. సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపులను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్‌లో క్యాంపు ఉంటుంది, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెన్షన్ దారులు ఈపీ -95 పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.